కథ

# ఔ గే నేను


పి. చంద్రశేఖర ఆజాద్ ...
92465 73575


పెళ్లి చూపులప్పుడు పరిమళను చూశాడు అనంత్.

అప్పుడు వారు మాట్లాడుకున్నదేం లేదు. ఇద్దరి కళ్లు మాట్లాడుకున్నాయి.

ఇప్పుడు పెళ్లి జరుగుతోంది. ఇద్దరి మధ్య అడ్డుతెర కట్టారు. అయినా ఆమెను చూడాలని తాపత్రయం కల గటం ఏమిటో తనకే అర్థం కాలేదు. పరిమళ కూడా అలాంటి స్థితిలోనే ఉందా? అనిపించింది అతనికి.

ఓసారి తెర కిందకు జారింది!

అప్పుడు పరిమళను చూశాడు. అనుమానం వచ్చింది.

ఆమె ముఖంలో ఏమాత్రం సంతోషం కనిపించటం లేదు.

మెడలో మూడుముళ్లు వేస్తున్నప్పుడు మరోసారి నిశితంగా చూశాడు. ప్రసన్నభ రితంగా లేదు. పరిమళకి ఈ పెళ్లి ఇష్టం లేదా! మరెందుకు పెళ్లి పీటల మీదకు రావటం? అమ్మానాన్నలు బలవం తంగా ఈ వివాహం జరిపి స్తున్నారా? అయినా తను చదువుకుంది. ఆధు నిక స్త్రీ. తనకు అంగీకారం లేకుండా మరొకరితో బతుకు పంచుకోవాల్సిన అవ సరం లేదు. ఇది ఓ జీవితకాలం కలిసి చేయాల్సిన ప్రయాణం కదా!

మంత్రాలు వినిపిస్తున్నాయి. ఆమె పూలజడను పైకెత్తి పట్టుకు న్నారు. తను ఆలోచనల్లో ఉంటే దృశ్యం రసాభాస అవుతుంది. అయినా ఇదంతా తన అనుమానం కావచ్చును కదా!? అనుకున్నాడు. భజంత్రీలు మోగుతు న్నాయి. ఎలా అయితే అలా అవుతుంది. మంచి భార్య దొరకటం అదృష్టం అంటారు. రేపటి నుండి ఎలాంటి స్థితినైనా ఎదుర్కోవా ల్సిందే! అనుకుంటూ.. మూడుముళ్లు వేశాడు అనంత్.

* * *

పరిమళ ఆలోచనల్లో ఉంది.

తనకి లాస్య మాటలు గుర్తుకు వస్తున్నాయి.

'సారీ.. ఇప్పటివరకు నేను చచ్చేంత బిజీగా ఉన్నాను. అందుకనే ఫోన్‌కూడా చేయలేకపోయాను. నేనూ, సుమనా, కీర్తి.. నీ పెళ్లికి వచ్చి అల్లరల్లరి చేయాలను కున్నాం. కానీ, సారీ.. అందరం ఇక్కడే ఇరుక్కు పోయాం. ఒక్కరం కూడా రాలేకపోతున్నాం.'

'ఏం చేస్తాను. అది నా బ్యాడ్‌లక్ అనుకుంటాను.'

'ఆ విషయం మాట్లాడటానికే ఫోన్ చేశాను. నీది నిజంగానే బ్యాడ్‌లక్ కావచ్చు.'

'అదేంటి?'

'నీ శ్రీవారి పేరేంటి?'

'అనంత్!'

'నువ్వు అతనితో మాట్లాడావా?'

'ఏ విషయం గురించి?'

'నీకు పెళ్లి చూపులయ్యాయి కదా.. అప్పుడు మీరు విడిగా మాట్లాడుకోలేదా?'

'లేదు లాస్యా?'

'నాన్సెన్స్.. ఈరోజుల్లో ఎవరైనా అలాంటి వారు ఉన్నారా? తర్వాతైనా అతను నీ ఫోన్ నెంబర్ తీసుకున్నాడా? మీరు మాట్లాడుకున్నారా?'

'లేదని చెబుతున్నాను కదా. అయినా పెళ్లికి ముందు ఏం మాట్లాడుకుంటారు. మాట్లాడుకున్నంత మాత్రాన ఒకరికొకరు అర్థం అవుతారా?'

'అందుకని తల తాకట్టు పెడుతున్నావా? అసలేం మాట్లాడకుండా పెళ్లి పీటల మీదకు ఎక్కటానికి నువ్వు బి.సి. కాలంనాటి మహిళవా. కనీసం ఇద్దరూ కలిసి ఓ ఈవెనింగ్ చాయ్ తాగటానికి.. గుర్తుంచుకో చాయ్ మాత్రమే! బీర్ తాగటానికి వెళ్లారా అనటం లేదు'

'లాస్యా.. అల్లరి చేయటం ఆపి అసలు విషయం లోకి రా' అంది పరిమళ.

'అనంత్ అందగాడు. అందుకే నువ్వు పడిపోయావు. నాకు మీ పెళ్లి గురించి చెప్పావు. ఇప్పుడతని ఫొటోని చూశాను. షాకయ్యాను!'

'ఎందుకు షాకవటం. అనంత్ నీకు తెలుసా? అతని వెనకాల ఏమైనా కథ ఉందా?'

'అవన్నీ తీరిగ్గా చెబుతాను. ముందు ఈ పెళ్లి జరగ కుండా చూసే అవకాశం నీకు ఉందా?'

'లాస్యా.. నీ మాటలు వింటుంటే దీని వెనకాల పెద్ద కారణమే ఉండి ఉంటుంది. అది తెలియకుండా, అమ్మానాన్నలను ఎలా ఒప్పించగలను? నువ్వు నా దగ్గ రికి వెంటనే ఎలా అయినా రాగలవా!'

'అది కుదరదనే కదా ఈ గోలంతా!' అంది లాస్య.

'అసలు విషయం చెప్పు లాస్యా!'

'అనంత్ 'గే' కావచ్చు!'

'గే నా!' పరిమళ నిర్ఘాంతపోయి అంది.

'యా! అవన్నీ తర్వాత చెబుతాను. నువ్వు

